క్లుప్తంగా

చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

నిజామాబాద్ సిటీ: నగరంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని పలు డివిజన్‌లలో మున్సిపల్‌కమిషనర్ సోమవారం పర్యటించారు. శానిటేషన్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. పారిశుధ్య పనులు సరిగా చేయాలని సిబ్బంది సూచించారు.దోమలు వ్యాప్తిచెందకుండా ఫాగింగ్ చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శాదుల్లాను ఆదేశించారు. మేనేజర్ జనార్ధన్, ఎస్ఐలు శాదుల్లా, జవాన్లు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



డిచ్‌పల్లి: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డిచ్‌పల్లిలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేదంటే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు శివకుమార్, రాజేష్, సృజన్, రాజేశ్వర్, బన్నీ, కార్తీక్, అక్షయ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి బాలికల హాస్టల్‌లో సోమవారం పీడీఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్ పాల్గొని, మాట్లాడారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నాయకులు రాజేశ్వర్, వరుణ్, దాసు, సృజన తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు నివాళి



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక సభ నిర్వహించారు. అమర వీరులకు వారు ఘనంగా నివాళులు అర్పించారు.నాయకులు బాలయ్య, మార్క్స్, చిన్న గంగాధర్, శివరాజ్, గులాం హుస్సేన్, ఎల్లయ్య జాకీర్ పాల్గొన్నారు.

కులగణనను స్వాగతించాలి



నిజామాబాద్ నాగారం/నిజామాబాద్‌అర్బన్: బీసీ కులగణనను స్వాగతించాలని, అడ్డుకునే నాయకుల ఇంటి ముందు ధర్నా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు నరాల సుధాకర్ అన్నారు. నగరంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే అధికారులకు ప్రజలు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.మనమెంతో మనకు అంత రిజర్వేషన్లు దక్కాలన్న మన రాబోవు తరాలకు న్యాయం జరగాలన్నా బీసీ కులగణన జరగాల్సిందేనన్నారు. నాయకులు బుస్స ఆంజనేయులు, కరిపే రవిందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు

రోగనిరోధకశక్తి తగ్గడం వల్ల న్యుమోనియా



నిజామాబాద్‌నాగారం: పిల్లలు, వృద్ధుల్లో బలహీనమైన రోగ నిరోధక శక్తి ఉంటే న్యుమోనియా వచ్చే అవకాశం ఉందని మెడికవర్ ఆస్పత్రి పల్మనాలజిస్ట్ ప్రశాంత్ తెలిపారు. నగరంలోని ఆస్పత్రిలో సోమవారం ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యుమోనియా అనేది బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఇన్ఫెక్షన్ల కారణంగా వచ్చే వ్యాధి అని, చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తి దగ్గడం, తుమ్మడం వల్ల క్రిములు మనం పీల్చే గాలిలోకి వ్యాప్తిచెందుతాయన్నారు. వైద్యులు యజ్ఞ, ఆస్పత్రి ప్రతినిధి స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఉన్నారు.





నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో పిండి దీపాలను వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా కార్తీక దీపోత్సవం

నిజామాబాద్ రూరల్: నగరంలోని శివాలయాల్లో సోమవారం కార్తీకమాసం సందర్భంగా దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే నగరంలోని నీలకంఠేశ్వరాలయం, శంభు లింగేశ్వర ఆలయం, మనోకామేశ్వరాలయం, లలితా దేవి ఆశ్రమాలయం, కోటగల్లిని భక్తమార్కండేయ ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఈసందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ మహిళలు ఆలయాల ప్రాంగణాల్లో పిండితో ప్రమిదలు తయారు చేసి, దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. పలు ఆలయాల్లో అర్చకులు ఆకాశ దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



శంభులింగేశ్వరాలయంలో దీపారాధన నిర్వహిస్తున్న మహిళలు



శంభులింగేశ్వర ఆలయంలో ఆకాశ దీపం వెలిగిస్తున్న పురోహితులు, భక్తులు





నీలకంఠేశ్వరాలయంలో..



నీలకంఠేశ్వరాలయంలో హరికథ గానం





నీలకంఠేశ్వరాలయంలో భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.. శంభులింగేశ్వరాలయంలో..

సర్వేలో నిర్లక్ష్యం చేయవద్దు





ఘన్‌పూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్.. సిరికొండ మండలంలో..

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో ఉద్యోగులు, సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ సూచించారు. మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు చేశారు. సర్వే పూర్తయ్యే వరకు మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని తహసీల్దార్ ప్రభాకర్‌ను ఆదేశించారు. ప్రజలు అధికారులకు సహకరించి వారు అడిగిన వివరాలను అందించాలని సూచించారు. ఆర్ఐ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్, రమేష్, కలెక్టర్ రవి ఉన్నారు.

సిరికొండ: మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోంది. కుర్దుల్‌పేట్, జగదాంబ తాండ, న్యావనంది గ్రామాల్లో తహసీల్దార్ రవీందర్‌రావు, పాకాల, దుప్య తండాలో ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, మండల కేంద్రంలో ఎంపీవో తారాచంద్ సర్వేను సోమవారం పరిశీలించారు.

సంక్షిప్తం

గడుగు గంగాధర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను సోమవారం జిల్లాకేంద్రంలో ఎస్టీ సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారచంద్ నాయక్, చంద్రు నాయక్ కెతావత్ యాదగిరి, సుభాష్ జాదవ్ తదితరులున్నారు.

న్యాయవాది మృతికి సంతాపం



ఖలీల్‌వాడి: నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది తారచంద్ చౌదరి మృతి చెందడంతో సోమవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు సంతాపం ప్రకటించారు. బార్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, రాజు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక




నిజామాబాద్‌అర్బన్: నగరంలోని దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు చల్లా ముద్దుకృష్ణ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టి వల్‌కు ఎంపికయ్యాడు. ఈనెల 30 నుంచి డిసెంబర్ 3వరకు గౌహతిలోని ఐఐటీ క్యాంపస్‌లో జరుగనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నాడు.

లింబాద్రిగుట్టలో ఎమ్మెల్యే పూజలు



మోర్తాడ్: భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి నర్సింహ స్వామిని సోమవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మగంగ వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ భీమ్‌గల్, శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం పల్లికొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నాయకులు నాగోల్ల లక్ష్మి నారాయణ, పద్మ జగదీశ్వర్, భోగ రాఘవేంద్ర, కొప్పుల నర్సయ్య, భూమేశ్వర్, ప్రభాకర్, పవన్, మరవార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహసొసైటీలో జన్మదిన వేడుకలు




నిజామాబాద్‌అర్బన్: నగరంలోని స్నేహ సొసైటీలో మాక్లూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దాదాన్నగారి అమర్‌రావు మనవడు నిహాన్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. నూడా చైర్మన్ కేశవ్ వేణు, రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొని, కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు పంపిణీ చేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

మేక రామస్వామికి ఘన నివాళి



ఖలీల్‌వాడి: పత్రికారంగానికి ఎనలేని సేవలు చేసిన పేపర్ ఏజెంట్, సాహితీవేత్త మేక రామస్వామి ఇటీవల మృతిచెందారు. సోమవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిజామాబాద్ పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామస్వామి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. సీనియర్ ఏజెంటు, రిటైర్డ్ జడ్జి కృష్ణ గోపాల్‌రావు మాట్లాడుతూ.. రామస్వామి విద్యార్థి దశలో పత్రికా ఏజెంట్‌గా ప్రారంభమై కవిగా, రచయితగా, సినిమా డిస్ట్రిబ్యూటర్‌గా ఎదిగారన్నారు. నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడు రణం రవీందర్‌గౌడ్, సెక్రటరీ శ్రీకాంత్, కోశాధికారి కస్తూరి శంకర్, లక్ష్మీకాంతం, రాజగోపాల్, రవికుమార్, నరేష్ పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

10మందికి తైక్వాండో బ్లాక్‌బెల్ట్



నిజామాబాద్ నాగారం: కూకట్‌పల్లి ఛాంపియన్స్ అకాడమీలో సోమవారం తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీఫ్ ఎగ్జామినర్ గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ డాన్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూర్ అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ శిక్షణలో పదిమంది క్రీడాకారులు పాల్గొని బ్లాక్ బెల్ట్ సాధించారు. బెల్టులు పొందిన వారిలో గోపీకృష్ణ, గంగాధర్, వేధాంగ్, నిహాల్, వినాయక్, తనిష్క, భవ్య, సహస్ర, శ్రీవేద, ప్రవస్తి ఉన్నారు.

డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన కారు



నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్ నగర్ రిలయన్స్ మాల్ వద్ద సోమవారం ఆల్టో 800 కారు అదుపుతప్పి డ్రెయినేజీలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. డ్రెయినేజీ పక్కనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో కారు డ్రెయినేజీలో కాకుండా ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఢీకొంటే పెనుప్రమాదం జరిగేదని స్థానికులు చర్చించుకున్నారు. డ్రెయినేజీలోని కారును బయటకు తీయడంలో స్థానికులు ముప్పతిప్పలు పడి, బయటకు తీశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జక్కం శ్రావ్య స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మర్కంటి గంగామోహన్ తెలిపారు. సోమవారం పాఠశాలలో హెచ్‌ఎం, ఎంఈవో శ్రీనివాస్ విద్యార్థినిని అభినందించారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- మోపాల్‌లో కొనుగోలు కేంద్రం పరిశీలన



మోపాల్‌లో కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్):రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ధాన్యం సేకరణ, రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న ఆరోపణల్లో పస లేదని విమర్శించారు. మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తామని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం సేకరిస్తున్నామన్నారు.

సర్వేపై అపోహలు వద్దు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావొద్దని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మోపాల్‌లో సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ రామేశ్వర్, సొసైటీ చైర్మన్లు గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, సతీష్‌రెడ్డి, బోర్గాం శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

జక్రాన్‌పల్లి: ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన గన్యతండా పిర్‌సింగ్, తొర్లికొండ కనుక రవి సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి, సన్మానించారు. నాయకులు జైడి చిన్నారెడ్డి, వినోద్, చిన్నసాయిరెడ్డి, అనంత్‌రెడ్డి, వసంతరావు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, నర్సారెడ్డి, సాయిరెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో కలాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



సిరికొండలో..

నిజామాబాద్ సిటీ: నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో సోమవారం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు జావెద్ అక్రం, మైనార్టీ నాయకులు ఇజాస్, మహ్మద్ ఖుద్దూస్, ఫహీం, మహమ్మద్ ఈస ఆరిఫ్, అతీక్ ఖాన్, జాఫర్, జఫర్, ముజాహిద్ ఖాన్, రఫిక్, అసాద్, అబ్దుల్ వహీద్, ఖాసిం ఉన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మధ్యాహ్న భోజనం ప్రారంభం



ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న అంతిరెడ్డిరాజిరెడ్డి

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు సోమవారం ధన్‌పాల్ లక్ష్మీభాయ్-విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి సన్మానించారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. యువతలో నిరుద్యోగిత తగ్గించడం కోసం తనవంతుగా ఆరు నెలలకు ఒకసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని అన్నారు. బీజేపీ నాయకులు శివునూరి భాస్కర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో సోమవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న నలుగురిని పట్టుకొని, వారి వద్ద ఉన్న నగదు రూ.11,370 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై ఎల్ రాము తెలిపారు. అలాగే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏఎస్సై బాల్ సింగ్, సిబ్బంది ఉన్నారు

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,900	వెండి(కిలో)	96,000
22 క్యారెట్స్	73,722	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నికాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90	- సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 ,7.30 క(తెలుగు)- 4.30 10.30
స్క్రీన్-3	అమరన్ -10.30, 4.20,7.30,10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)